www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 8 నవంబర్ 2024

కూలీల ఆటో బోల్తా

ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు సిద్ధార్థనగర్ సమీపంలో టైరు పంక్చరై ఆటో బోల్తా పడిన ఘటనలో ఆరుగురికి గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అన్నవరం నుండి తొమ్మిది మంది కూలీలు గురువారం ఉదయం రెడ్డిగూడెం సమీపంలో నాగులూరు గ్రామంలో వ్యవసాయ పనులకు ఆటోలో బయల్దేరారు. ఆ ఆటో నూజివీడు మండలం సిద్ధార్థనగర్ సమీపంలోకి వచ్చేసరికి టైరు పంక్చరై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాగమల్లేశ్వరి (50), రజిని (43), రాజ్యలక్ష్మి (38), శ్రీదేవి (35), వెంకటరత్నమ్మ (60), రవణమ్మ (50)లకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అపార్ కష్టాలు.. ఆధార్ దోపిడీ..!

ఆధార్ సెంటర్ల వద్ద తల్లిదండ్రులు, విద్యార్థుల పడిగాపులు

పుట్టిన తేదీ, పేరు మార్పు కోసం నానావస్థలు

ఉచితం, రూ.50 ఖర్చు సేవలకు సైతం రూ.150కుపైగా వసూలు

బర్త్ సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వాసుపత్రి, మున్సిపల్ కార్యాలయాల్లో నరకం

ఆధార్ వివరాలు కీలకం కాదన్న సుప్రీం తీర్పుకు విరుద్ధంగా వ్యవహారం

న్యూజివీడు ఆధార్ సెంటర్ వద్ద బారులు తీరిన జనం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు తెచ్చిన ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అక్కౌంట్ రిజిస్ట్రీ (అపార్) నమోదుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు ఒకపక్క, ఇదే అదునుగా ఆధార్ సెంటర్లలో దోపిడీతో మరోపక్క జనం ఉక్కిరిబిక్కిరవుతున్న పరిస్థితి నెలకొంది. ఆధార్‌లో వివరాలు కీలకం కాదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. విద్యార్థి బర్త్ సర్టిఫికెట్‌లో తేదీ, పేరు సక్రమంగా ఉన్నప్పటికీ ఆధార్‌లో తప్పుగా ఉందని, సరిచేసుకోవాలని విద్యార్థులను నానావస్థలకు గురి చేస్తున్నారు. ఆధార్ కార్డులు జారీ చేసిన సమయంలో పేర్లు, పుట్టిన తేదీలు, తల్లిదండ్రుల పేర్లు తప్పులతడకగా నమోదు చేశారు. అధికారులు చేసిన తప్పులకు ఇప్పుడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శిక్ష అనుభవించాల్సి వస్తోంది. 'అపార్' కోసం ఆధార్ కార్డుల్లో తప్పులు సరిచేసుకునేందుకు రెండు జిల్లాల్లోని విద్యార్థులు నానావస్థలు పడుతున్నారు. బుధవారం చివరిరోజు అని చెప్పినప్పటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం ఎప్పటికవుతుయో తెలియని పరిస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలో 34 ఆధార్ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. పశ్చిమలోనూ అదే పరిస్థితి. ఆధార్ సెంటర్లు ఏమాత్రం సరిపోవడం లేదు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆధార్ సెంటర్ల వద్ద జనం పడిగాపులు పడుతున్నారు. పట్టణాల్లోని ఆసుపత్రుల్లో పుట్టిన వారి వివరాలు మున్సిపాల్టీ, కార్పొరేషన్ పరిధిలో ఉంటాయి. పుట్టిన సమయంలో పాప, బాబు అంటూ నమోదు చేసిన పరిస్థితి ఉంది. ఇప్పుడు పేరు నమోదు చేయించుకోవాల్సి ఉండగా మున్సిపాలిటీ, కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం సహకరించడం లేదని జనం గగ్గోలు పెడుతున్నారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన పిల్లలకు సంబంధించి జారీ చేసిన పత్రాల్లో అప్పటి సిబ్బంది వివరాలు తప్పులతడకగా నమోదు చేశారు. అవి సరిచేసుకునేందుకు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా శనివారం మాత్రమే దరఖాస్తులు తీసుకుంటామని, తర్వాత శనివారానికి పూర్తి చేస్తామని చెబుతుండటంపై జనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క సమయం ముగుస్తుందని చెబుతూ, మరోపక్క ఇలాంటి ఆంక్షలు పెట్టడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమందికి పంచాయతీల్లోగాని, మున్సిపాలిటీల్లోగాని పుట్టిన తేదీ నమోదు కాలేదు. అలాంటి వారు ఇప్పుడు తల్లి, తండ్రి పుట్టిన పంచాయతీల నుంచి నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలి. విఆర్ఓ, ఆర్ఐ, తహశీల్దార్, ఆర్‌డిఓ సంతకం చేస్తే తప్ప బర్త్ సర్టిఫికెట్ రాదు. ఇది జరగడానికి తక్కువగా లెక్కించినా 20 రోజులు వ్యవధి తీసుకుంటున్నారు. ఆసుపత్రుల్లో పరిస్థితి మరోలా ఉంది. సమస్యలు పరిష్కరించకుండా ఆఖరు తేదీ అయిపోతుందంటూ జనాన్ని ఇబ్బంది పెట్టడంపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించి తర్వాత ఆపార్ నమోదు చేయాలని అంతా కోరుతున్నారు.

ఆధార్ అప్‌డేట్‌లో దోపిడీ పర్వం

'అపార్' కోసం ఆధార్ సెంటర్లకు వెళ్తున్న జనం నుంచి నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. నిబంధనల ప్రకారం ఆధార్ అప్‌డేట్‌కు సంబంధించి మూడు రకాల కేటగిరీలు ఉన్నాయి. ఉచితంగా చేసే సేవలు, రూ.50 రుసుముతో, రూ.వంద రుసుముతో చేసేవి ఉన్నాయి. కేటగిరీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరి నుంచి రూ.150 వరకూ వసూలు చేస్తున్నారు. కొన్నిచోట్ల అంతకంటే ఎక్కువ కూడా వసూలు చేస్తున్న పరిస్థితి. ఆధార్ కార్డు తొలిసారి అప్‌డేట్ చేయించుకునేవారికి ఉచితంగా చేయాలి. అలా ఎక్కడా చేయడం లేదు. ఆధార్ అప్‌డేట్ పూర్తయిన తర్వాత ఫ్రీ సర్వీస్ అంటూ జనానికి మెసేజీలు వస్తున్నాయి. దీనిపై ఇదేమిటని అడిగినా సమాధానం చెప్పడం లేదు. ఆధార్ సెంటర్లు తీసుకున్న ఏజెన్సీలకు 30 శాతం వరకూ కమీషన్ ప్రభుత్వం ఇస్తోంది. ఆధార్ సెంటర్‌లో నియమించుకున్న ఉద్యోగులకు వారే జీతాలు ఇచ్చుకోవాలి. అయితే ఏజెన్సీలు సరిగా జీతాలు ఇవ్వడం లేదు. అంతటితో ఆగకుండా అదనంగా డబ్బు వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. ఆధార్, అపార్ సమస్యల పేరుతో జనానికి నరకం చూపిస్తున్న పరిస్థితి నెలకొంది.

రెవెన్యూ సేవల్లో వేగం, పారదర్శకత ముఖ్యం

అధికారులు పనితీరు మెరుగుపర్చుకోవాలి

అవినీతి ఆరోపణలపై తక్షణ చర్యలు

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించి రెవెన్యూ శాఖ ప్రతిష్టతను మరింత పెంచేందుకు ప్రతి అధికారీ, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి రెవెన్యూ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ, ధాన్యం కొనుగోలు, రీసర్వే, ఓటర్ల జాబితా సవరణ, గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, నీటిసంఘాల ఎన్నికలు, కోర్టు కేసులు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇటీవల వరదలు, భారీ వర్షాల సమయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది బాగా పనిచేశారని అభినందించారు. కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపర్చుకుని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పనితీరు బాగుండే తహశీల్దార్లకు ర్యాంకింగ్ ఇస్తామని, ఉత్తమ తహశీల్దార్లను సత్కరిస్తామని తెలిపారు. ఎలాంటి సమస్యనైనా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సేవల్లో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, భూసేకరణ అంశాలకు అత్యధిక ప్రాధాన్యతివ్వాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అందే దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదులను ఎటువంటి పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. భూసమస్యలపై అధికంగా వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ల్యాండ్‌బ్యాంక్‌లో ఉంచాలన్నారు. నీటి పన్ను వసూళ్లను, నీటి వినియోగదారుల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భూసేకరణ తదితర అంశాలపై ఏవిధమైన ఆరోపణలను ఉపేక్షించబోమని, విధానాలు మార్చుకోకపోతే నిబంధనల మేరకు కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అవినీతి ఆరోపణలపై తక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. ఇప్పటికే ఇందుకోసం నియమించిన అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలన్నారు. ప్రతినెలా తప్పనిసరిగా మండలస్థాయిలో పిడిఎస్‌పై మోనటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడమే కాకుండా సదరు సమావేశానికి ఎండియు ఆపరేటర్లను కూడా పిలవాలన్నారు. ప్రతినెలా 10వ తేదీలోపు నిత్యావసర వస్తువుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. తహశీల్దార్లు పిడిఎస్ పంపిణీపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా భూరీసర్వే, ఫ్రీహోల్డ్ అసైన్డ్ భూములు, ఎలియేషన్ కేసులు, కోర్టు కేసులు, మ్యూటేషన్స్, ఆర్ఓఆర్ అప్పీలు, రివిజన్ పిటీషన్స్ తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ లోపు నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్‌డిఓలు అచ్యుత అంబరీష్, ఎంవి.రమణ, సర్వే ఎడి ఎస్‌హెచ్ఎమ్‌డి.అన్సారీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.భాస్కర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వి.శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్ఎస్.రాజు, జిల్లాలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజాపోరు

పోస్టర్ ఆవిష్కరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం

పోస్టర్ ఆవిష్కరించిన నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల ఎనిమిదో తేదీ నుండి 14వ తేదీ వరకు సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టే 'ప్రజా పోరు' యాత్రల ప్రచారోద్యమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. స్థానిక పవర్‌పేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సమావేశానికి తెల్లం రామకృష్ణ అధ్యక్షత వహించారు. తొలుత సిపిఎం ప్రజాపోరు పోస్టర్‌ను సీతారాం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8 నుండి 14వ తేదీ వరకూ ప్రజాపోరు పేరుతో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించాలన్నారు. 14న అన్ని తహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పాల్గొనాలని, ప్రజలను భాగస్వాములను చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని వివరించాలని, ఎన్నికల సందర్భంగా వారిచ్చిన హామీల అమలు విషయమై ప్రజలకు వాస్తవాలు వివరించాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తూ, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా, పెట్రోల్, డీజిల్, రిటైల్ ధరలు తగ్గించాలని, నిరుద్యోగం, మౌలిక సేవల ప్రయివేటీకరణను వ్యతిరేకించాలని, మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు, నేరాలను అణిచివేసేందుకు చర్యలు చేపట్టాలని, జమిలి ఎన్నికల ప్రతిపాదనను వ్యతిరేకించాలని, విశాఖ ఉక్కు పరిరక్షణ, పోలవరం నిర్వాసితులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ ఈ ప్రజాపోరు యాత్రలు నిర్వహించనున్నట్లు వివరించారు. వీటిని ప్రజలు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదలకు పెనుభారంగా మారుతున్న విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. సూపర్ సిక్స్‌ను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, ఆర్.లింగరాజు, పి.కిషోర్, ఎం.నాగమణి, జి.రాజు పాల్గొన్నారు.

ప్రజాపోరు కరపత్రాల ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం: సిపిఎం ప్రజాపోరు యాత్రలను, ఈ నెల 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ప్రజాపోరు కరపత్రాలను ఆయన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.రామకష్ణ, టి.నాగమణితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, నిరుద్యోగ సమస్య తీరడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసితులకు పరిహారం, పునరావసంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదని విమర్శించారు. జీలుగుమిల్లిలో నేవీ ఆయుధ పరిశ్రమ పెట్టి ఏజెన్సీ నుంచి గిరిజనులను తరిమేయాలని చూస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో నేతలు అందుగుల ప్రభాకర్‌రావు, జోడే సూర్యచంద్రరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్‌కు రూ.3.51 కోట్లు జమ

96,628 సిలిండర్లు బుకింగ్, 69,904 డెలివరీ

43,320 మంది వినియోగదారులకు సొమ్ము జమ

ఇంటి వద్దే ఇకెవైసి.. గ్యాస్ డెలివరీ బోయ్స్‌కు అప్పగింత

జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉచిత గ్యాస్ పథకం (దీపం-2)లో సిలిండర్ తీసుకున్న 42,320 మందికి రూ.3.51 కోట్లు జమయ్యాయని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం తన ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె దానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 6,31,044 మంది తెల్ల కార్డుదారులు ఉన్నారన్నారు. ఇప్పటి వరకూ 4,75,723 మంది తెల్లకార్డుదారులు ఉచితగ్యాస్ దీపం-2 పథకానికి అర్హులుగా ఉన్నారని తెలిపారు. ఇంకా 1,55,321 మంది తెల్లకార్డుదారులకు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, బ్యాంక్ అక్కౌంట్ వివరాలతో లింక్ కాలేదన్నారు. వీరంతా ఇకెవైసి చేసుకున్న తర్వాత దీపం-2 పథకం అర్హులుగా ఉంటారన్నారు. ఇకెవైసి చేసుకునేందుకు తెల్లకార్డుదారులు ఎవరూ గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లనవసరం లేదని, సంబంధిత గ్యాస్ డెలివరీ బోయ్స్‌నే స్వయంగా వినియోగదారుల ఇంటి వద్ద ఉచితంగా ఇకెవైసి పూర్తి చేస్తారని జెసి తెలిపారు. జిల్లాలో 53 గ్యాస్ ఏజెన్సీలు ఉండగా వీటి పరిధిలో దీపం-2 అమల్లోకి వచ్చిన తర్వాత 96,628 మంది సిలిండర్ బుకింగ్ చేసుకున్నారన్నారు. ఇందులో 69,904 మందికి ఉచిత సిలిండర్ అందుకున్నారని వివరించారు. ఇంకా ఉచిత సిలిండర్ అందుకోవాల్సిన వారు 26,724 మంది ఉన్నారన్నారు. ఇప్పటి వరకూ ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన వినియోగదారులు 42,320 మంది ఉన్నారన్నారు. వివిధ ప్రాంతాలను బట్టి దాదాపు సిలిండర్‌కు రూ.830 చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో ఉచిత గ్యాస్ సొమ్ము జమైందన్నారు. సిలిండర్ అందుకున్న 48 గంటల్లో సొమ్ము జమవుతుందని వివరించారు. గ్యాస్ వినియోగదారుల్లో జనరల్, దీపం-1, ట్రైబల్, సిఎస్ఆర్, ఉజ్వల ఇలా ఐదు రకాల వారు ఉన్నారన్నారు. వీరిలో తెల్లకార్డు ఉన్న ప్రతిఒక్కరూ అర్హులేనని చెప్పారు. తొలి సిలిండర్ మార్చి వరకూ అవకాశం ఉంటుందన్నారు. ఎవరూ కంగారు పడి బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఖాళీ సిలిండర్ ఉంటేనే గ్యాస్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ఉచిత గ్యాస్‌కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 1967 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చునని, అదేవిధంగా మీకోసంలో రిజిస్టర్ చేయవచ్చునని తెలిపారు. అనర్హులుగా ఉన్న వారి సంఖ్యపై ప్రశ్నించగా వినియోగదారులు చనిపోవడం, ఇతర సమస్యలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయీస్ జిల్లా అధికారి ఆర్.సత్య నారాయణరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అసైన్డ్, సీలింగ్ భూములు పేదలకు పంచాలి

వ్యకాస ఆధ్వర్యాన తహశీల్దార్‌కు వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న వ్యకాస నేతలు

ప్రజాశక్తి - దెందులూరు

అసైన్డ్ సీలింగ్ భూములు పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ సుమతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గత ఐదేళ్ల నుండి దోసపాడు పేదలు, దళితులు అసైన్డ్, సీలింగ్ భూముల కోసం పోరాడుతున్నా గత ప్రభుత్వం న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైనా పేదలకు, దళితులకు న్యాయం చేయాలని కోరారు. అసలు అసైన్డ్‌దారులను పక్కనపెట్టి భూస్వాములకు ఈ భూములు కట్టబెట్టాలని స్థానిక రెవెన్యూ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వేసవిలో ఎండబెట్టిన చెరువులను సర్వే చేయకుండా తాత్సారం చేసి ఇప్పుడు చెరువుల్లో నీళు _న్నాయని, సర్వే చేయడం సాధ్యం కాదని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. అంటే ఈ భూములను భూస్వాములకు కట్టబెట్టేలా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టు ఆదేశాలను కూడా పక్కనపెట్టి మండలంలో రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. భూస్వాములు రొయ్యలు, చేపలు సాగు చేసే ప్రయత్నం చేస్తుంటే ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. భూమిలేని పేదలకు భూమి పంచాల్సిన అధికారులే చట్టాలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఈ భూములను భూస్వాములకు కట్టబెట్టాలని చూడడం సిగ్గుచేటన్నారు. దోసపాడు గ్రామంలో అసలైన ఎసైన్డ్‌దారుల జాబితా గ్రామ సచివాలయం వద్ద బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. పోతునూరులో 115 ఎకరాల అసైన్డ్, సీలింగ్ భూములను పప్పుసింగ్, ఆయన బినామీలు దౌర్జన్యం చేసి పేదల నుండి బలవంతంగా భూములు లాగేసుకుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ భూములను వెంటనే సర్వే చేసి అసలైన అసైన్డ్‌దారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాబోయే కాలంలో పెద్దఎత్తున ఆందోళన, పోరాటాలకు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బలగం అప్పారావు, పంతగాని ఆనందరావు, దోసపాడు భూపోరాట నాయకులు జాన్ రాజు, భూషణం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని విఓఎల ధర్నాలు



వేలేరుపాడులో...

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్న విఓఎలపై రాజకీయ ఒత్తిళ్లతో సమస్యలు సృష్టిస్తున్నారని సిఐటియు జిల్లా నాయకులు మడివి దుర్గారావు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విఓఎలు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ విఓఎలపై రాజకీయ ఒత్తిళ్లు తగవన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్, విఓఎలు బొగారి వెంకన్న, ఎం.శ్రీను, జి.వెంకటేశ్వర్లు, పి.చంద్రావతి, మెండం స్వర్ణలత, వై.ఉషా, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి : రాష్ట్రవ్యాప్తంగా విఓఎలపై రాజకీయ దాడులను అరికట్టాలని, జీవించే హక్కులను హరించివేస్తున్న రాజకీయ వేధింపులు ఆపాలని సిఐటియు మండలాధ్యక్షుడు నత్తా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎపి వెలుగు విఓఎల రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రెండో రోజు గురువారం చింతలపూడి మండల వెలుగు విఓఎలు ఫైర్‌స్టేషన్ సెంటర్ నుంచి ఎంపిడిఓ కార్యాలయానికి ప్రదర్శనగా వెళ్లి అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండలాధ్యక్షుడు నత్తా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరు నెలల పెండింగ్ వేతన బకాయిలు చెల్లించాలని, విఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందించారు.

జీలుగుమిల్లి : విఓఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఓఎల అనుబంధ సంఘం సిఐటియు ఆధ్వర్యంలో రెండోరోజు గురువారం ప్రజా సంఘాల కార్యాలయం నుంచి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ మంగాతాయారుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కొండలరావు మాట్లాడుతూ విఓఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఓ సంఘాల నాయకులు రమణ, పి.వీరలక్ష్మి, వై.వరలక్ష్మి, రాజేశ్వరి, మంగాకుమారి, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడిలో....

కుక్కునూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ విఓఎల సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే కార్మికులను ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో యానిమేటర్లు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర గ్రెసి, మేడవరపు రమాదేవి, యానిమేటర్లు కృపజ్యోతి, అమ్మోజీ, అనురాధ, లక్ష్మి, గంగ, లక్ష్మీపార్వతి, అరుణ, జ్యోతి పాల్గొన్నారు.

ఆసుపత్రుల్లో మహిళా సిబ్బంది రక్షణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

స్థానిక గిఫార్డ్ మెమోరియల్ ఆసుపత్రిలోని మహిళా ఉద్యోగినులపై లైంగిక వేధింపులకు తావులేకుండా వారి రక్షణకు ఆసుపత్రి యాజమాన్యం పటిష్టమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఏలూరు ఎఆర్ డిఎస్‌పి విజి.శ్రీహరి అన్నారు. ఆసుపత్రుల్లో మహిళా డాక్టర్లు, ఆరోగ్య సంరక్షణ సహాయకులు, కార్మికుల రక్షణ పరిశీలనకు నియమించిన కమిటీ సభ్యులు గురువారం స్థానిక గిఫర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో భద్రతా ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్, మహిళా వైద్యులు, సిబ్బంది విశ్రాంతి ప్రదేశాలు, ఆ ప్రాంతంలో రక్షణ చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీహరి మాట్లాడుతూ కోల్‌కత్తాలోని ఒక ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిపై అఘాయిత్యం నేపథ్యంలో వంద పడకలు పైబడిన ఆసుపత్రుల్లో మహిళా వైద్యులు, సిబ్బంది భద్రతను మెరుగుపరచడానికి, సురక్షిత పని వాతావరణాన్ని నెలకొల్పేందుకు సూచనలు అందించేందుకు జిల్లాస్థాయిలో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. మహిళల వార్డులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది విశ్రాంతి ప్రాంతాల్లోని కారిడార్లలో నిఘా కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని, వాటితోపాటు, భద్రతా సిబ్బందిని కూడా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలోకి రాత్రి సమయాల్లో వచ్చే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఆకతాయిలు, మద్యం సేవించి వచ్చేవారిని అనుమతించరాదన్నారు. మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడేవారిపై చట్టరీత్యా తీసుకునే చర్యలు, శిక్షలకు సంబంధించిన వివరాలను ఆసుపత్రుల్లో ప్రదర్శించాలన్నారు. కార్యక్రమంలో గిఫర్డ్ ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి.శ్యామ్‌మోజెస్, అడ్మినిస్ట్రేటర్ పి.ప్రసంగి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ దీప్తి చిన్నం, కమిటీ సభ్యులు చప్పిటి దుర్గాప్రసాద్, డాక్టర్ పద్మజా రాణి, డాక్టర్ వి.శారద, డాక్టర్ షేక్ హఫీజా, రాధాకృష్ణ, శేషుకుమార్, జిల్లా ఫైరాఫీసర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

14 నుంచి డిఎస్‌సి ఉచిత శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు బిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిఎస్‌సి ఉచిత శిక్షణా తరగతులు ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ఆర్‌వి.నాగరాణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో టెట్ పరీక్షలో అర్హత సాధించిన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, అభ్యర్థులు బిసి స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు అభ్యర్థులు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, టిటిసి లేదా బిఎడ్, కుల ధ్రువీకరణ, ఆదాయం, ఆధార్, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు సమర్పించాలని పేర్కొన్నారు. టిటిసి లేదా బిఎడ్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు 60 రోజుల పాటు ఏలూరులో ఉచిత శిక్షణతో పాటు స్టయిపెండ్, స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కూడా కలవని తెలిపారు. వివరాలకు 7569184335 ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇంటింటా సర్వే ద్వారా కేన్సర్ పరీక్షలు

పలుచోట్ల జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధికారుల ఆదేశాల ప్రకారం గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డాక్టర్ రాజీవ్ జిల్లా సమన్వయ అధికారి, ఎన్‌టిఆర్ వైద్య సేవ ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి డాక్టర్ రోహిత్, ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నరేంద్రకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రకృష్ణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఇంటింటి సర్వే ద్వారా మహిళలకు రొమ్ము, నోటి, గర్భాశయ కేన్సర్ పరీక్షలు, మగవారికి నోటి కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరీక్షలతో పాటు మధుమేహ వ్యాధి, రక్తపోటు, రక్తహీనత పరీక్షలు కూడా ఇంటి వద్దనే చేసి సమగ్ర సమాచారన్ని దానికి సంబంధించిన సర్వర్లలో నిక్షిప్తం చేస్తారని తెలిపారు. ఈ పరీక్షల్లో ఏమైనా అనుమానాలు ఉంటే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జిల్లా కేంద్ర ఆసుపత్రికి పంపించి మెరుగైన చికిత్స అందిస్తారని తెలిపారు. ఈ పరీక్షల ద్వారా కేన్సర్ ముందుగానే నిర్ధారణ చేసుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవడం వల్ల, రోజూ వ్యాయామం చేయడం వల్ల, శారీరక శ్రమ వల్ల, యోగా చేయడం వల్ల అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ ర్యాలీ డిఎంహెచ్‌ఒ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు జరిగింది. పాతబస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో వైద్యాదికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టి.నరసాపురం :స్క్రీనింగ్‌తోనే కేన్సర్‌పై విజయం సాధ్యమని మండల వైద్యాధికారి ఆర్.ఫణీంద్రబాబు అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని అయుష్మాన్ ఆరోగ్య మందిర్స్ (విలేజ్ హెల్త్ క్లినిక్స్)లలో కేన్సర్ స్క్రీనింగ్‌పై గురువారం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఆర్.ఫణీంద్రబాబు మాట్లాడుతూ కేన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం అనే శీర్షికతో ఈ కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలిపారు. అతి త్వరలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఇంటి వద్దనే 18 ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరికీ ఉచితంగా నోటి, రొమ్ము, గర్భాశయ కేన్సర్ పరీక్షలు చేస్తారని తెలిపారు.

ముదినేపల్లి :మండలంలోని దేవపూడి పిహెచ్‌సి ఆధ్వర్యంలో అందరికీ క్యాన్సర్ పరీక్షలు నినాదంతో విద్యార్థులు, వైద్య సిబ్బంది కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మధుసూదన్‌రావు మాట్లాడారు.

చాట్రాయి :చాట్రాయి, చనుబండ గ్రామాల్లో కేన్సర్‌పై అవగాహనా ర్యాలీలు నిర్వహించినట్లు వైద్యాధికారులు కె.విజయలక్ష్మి, బి.దుర్గాప్రసాద్ తెలిపారు. చనుబండలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ అధికారి ఆర్.లక్ష్మీనారాయణ మాట్లాడారు. చాట్రాయిలో కె.విజయలక్ష్మి, ఎ.శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

కొనసాగిన ఐటి దాడులు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో ప్రముఖ వ్యాపారవేత్త నూకల రామకృష్ణ ఇంట్లో, కార్యాలయాల్లో ఏకకాలంలో రెండోరోజు గురువారం ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వంట నూనెల ధరలు ఒక్కసారిగా పెరగడంతో వంట నూనెల ఫ్యాక్టరీలను నిర్వహించే యజమానుల ఇళ్లల్లో చెన్నై ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు ఒక్కసారిగా ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఏలూరు నగరానికి చెందిన నూకల రామకృష్ణ ఇంట్లో ఐటి అధికారులు బుధవారం దాడులు నిర్వహించి సోదాలు చేశారు. గురువారం కూడా ఈ సోదాలు కొనసాగుతున్నాయి. నాగ హనుమాన్ సాల్వెంట్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్, నాగ హనుమాన్ ఆగ్రో ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్, నాగ హనుమాన్ పెట్రోలియం, నాగ హనుమాన్ ఫీడ్స్, నాగ హనుమాన్ సి ఫుడ్స్, ఎక్స్‌పోర్ట్స్, సేఫ్ మ్యాక్స్ లిమిటెడ్ పేరుతో బ్యాంకును, ఒక ఐస్ ఫ్యాక్టరీని, కొన్ని రైస్ మిల్లులను రామకృష్ణ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా ఆయన ఆస్తులపై ఐటి అధికారులు దాడులు చేయడం గమనార్హం. అయితే దాడులు వంట నూనెల ఖరీదు ఒక్కసారిగా పెరగడం వల్ల నిర్వహిస్తున్నారా లేదా ట్యాక్స్ ఎగవేసి ఐటి అధికారులను మోసం చేసినందుకు నిర్వహిస్తున్నారా అన్న పూర్తి సమాచారాన్ని అధికారులు ఇంకా తెలియజేయలేదు. ప్రస్తుతం చెన్నై నుంచి వచ్చిన ఎస్‌పి స్థాయి అధికారి ఈ సోదాలకు నేతృత్వం వహిస్తున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత మాత్రమే పూర్తిస్థాయిలో వివరాలు వెల్లడించేందుకు అధికారులు సుముఖంగా ఉన్నారు.

గర్భిణులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

గర్భిణులు గర్భధారణ సమయంలో చాలా జాగ్రత్తగా అప్రమత్తతో ఉండాలని, ముఖ్యంగా అంటువ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి పిఎస్ఎస్.ప్రసాద్ సూచించారు. స్థానిక ఏలూరు పట్టణంలోని ఆముదాల అప్పలస్వామి కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం సందర్శించి వైద్యాధికారి డాక్టర్ నవ్యతో కలిసి పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులతో మలేరియా అధికారి మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు, మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ మాధురి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుకపై పన్నులు ఎత్తివేయాలి

ప్రజాశక్తి - చింతలపూడి

ఇసుక తవ్వకం ప్రవేట్ ఏజెన్సీలకు ఇవ్వొద్దని, ఇసుకపై అన్ని రకాల పన్నులు ఎత్తివేయాలని, భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 11వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) జిల్లా కార్యదర్శి చేపల్లి శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకాన్ని అమలు చేయాలని తెలిపారు. ఎఐటియుసి అనుబంధ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పెట్టుబడి సాయం అందించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే అందించాలని, చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని, పట్టాదారు పాస్ పుస్తకాలు, భూమి ఆన్‌లైన్ వంటి రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు కోరారు. ఏలూరు అన్నే భవనంలో రైతు సంఘం జిల్లా సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, కోర్స జలపాలు, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని చంద్రమ్మ కాలనీలో గురువారం రాత్రి తాటాకిల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన కోర్స రమేష్ కూలీ పనుల నిమిత్తం పొలంలో ఉండగా ఇంటి సమీపంలో పిల్లలు బాణసంచా కాల్చుతుండగా నిప్పు రవ్వ ఇంటిపై పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న బట్టలు, నగదు కాలి పోయినట్లు బాధితులు ఆవేదన చెందుతున్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి - కుక్కునూరు

మండల పరిధిలోని ఇబ్రహీంపేటలో పేకాట స్థావరంపై డిఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కుక్కునూరు సిఐ ఎం.రమేష్‌బాబు, ఎస్ఐ ఎస్.రామకృష్ణ వారి సిబ్బందితో గురువారం దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.19,700 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

టి.నరసాపురం : పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. ఎఎస్ఐ వి.జయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... టి.నరసాపురం సమీపంలో పేకాటస్థావరంపై దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద రూ.5,520 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పసిబిడ్డల విషయంలో అశ్రద్ధ వద్దు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పసిబిడ్డల విషయంలో అశ్రద్ధ చేయొద్దని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో ఆయన గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సందర్శించారు. వైద్యశాలలో అప్పుడే పుట్టిన శిశువులకు అందుతున్న వైద్య సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత, వారికి అందిస్తున్న ఆహార విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మహిళలతో మాట్లాడుతూ పసిబిడ్డల ఆరోగ్య విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలనిన్నారు. ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, చిన్నపిల్లల వైద్య నిపుణులు దీపక్, ఎన్‌జిఒ ఎం.అజయ్‌బాబు, ఎం.రామారావు పాల్గొన్నారు.

శ్మశానవాటికలకు స్థలాలు చూపించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - చాట్రాయి

స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైనా ఇప్పటికీ దళితులు చనిపోతే మూడు గజాల స్థలం కూడా లేనటువంటి దుస్థితి కొనసాగుతుందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 18 గ్రామపంచాయతీల్లో 20 వేలు పైగా ఎస్‌సి జనాభా ఉన్నారని తెలిపారు. దళితులు చనిపోతే చెరువు గట్ల మీద, కాలువ గట్ల మీద పాతిపెట్టుకునే దుస్థితి ఇప్పటికీ ఉం దంటే ఇది దళితులపై ప్రభుత్వాలకు ఉన్న కపట ప్రేమ అని అర్ధ మవుతుందని పేర్కొన్నారు. దళితులకు స్మశాన వాటికలు లేని గ్రామాలను గుర్తించి 12 35 జిఒను అమలు చేయాలని పేర్కొన్నారు. మండలంలో శ్మశానవాటికల సమస్య పరిష్క రించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటిం చి ఎస్‌సి మానటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

'లీడర్‌షిప్ శిక్షణా తరగతులను రద్దు చేయాలి'

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆరు రోజులు పాటు జరుగుతున్న లీడర్ షిప్ శిక్షణా తరగతులను రద్దు చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఎటిఎ) రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు కోరారు. బుట్టాయిగూడెంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా, మండల నాయకులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లీడర్ షిప్ శిక్షణా కార్యక్రమంలో ఉన్న పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం ఉదునుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట రత్నకుమార్ బుధవారం గుండెపోటుతో మృతి చెందారన్నారు. ప్రభుత్వం శిక్షణా తరగతులను రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించడం తగదన్నారు. ఉపాధ్యాయులకు ఒత్తిడి లేకుండా నాన్-రెసిడెన్షియల్ పద్ధతిలో మండల స్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సరియం నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు తెల్లం గంగరాజు, జిల్లా కౌన్సిలర్ వంకా శ్రావణసంధ్య, బుట్టాయగూడెం మండల ప్రధాన కార్యదర్శి పూసం రమేష్, ఉపాధ్యక్షులు నూపా పార్వతి, మండల కార్యదర్శులు కోర్స సుబ్బారావు, మూలెం బాలాజీ, పోలవరం మండలాధ్యక్షులు కాకం రాజశేఖర్, మండల కార్యదర్శి సవలం రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి పశ్చిమ జిల్లా జెడ్‌పి సంఘ సమావేశాలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు శుక్రవారం ఉదయం పది గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు జెడ్‌పి సిఇఒ కె.సుబ్బారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు సంబంధిత నివేదికలతో హాజరు కావాలని కోరారు.

అసత్యాలు ప్రచారం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

పోలీసులకు జనసేన నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి -వేలేరుపాడు రూరల్

కొన్ని రోజులుగా జనసేన పార్టీపై సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని జనసేన నాయకులు పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జనసేన మండలాధ్యక్షులు గణేశుల ఆదినారాయణ మాట్లాడుతూ కొన్నిరోజుల క్రితం సోషల్ మీడియాలో జనసేన పార్టీపై పవన్‌కళ్యాణ్ మాట వినని జనసేన ఎంఎల్ఎ అని కొన్ని యూట్యూబ్ ఛానెల్లో తప్పుడు వార్తలు ప్రసారం చేశారన్నారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు మెచినేని సంజయ్, ప్రధాన కార్యదర్శి కొవ్వాల క్రాంతికుమార్, పోట్ల మోహన్, దేవిరెడ్డి సుధాకర్, కూడియం భాను, బొద్దుల శివరామ్, సవలం వంశీ పాల్గొన్నారు.

టి.నరసాపురం : జనసేన ఎంఎల్ఎలను అవమాన పరిచేవారిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ మండల కన్వీనర్ అడపా నాగరాజు డిమాండ్ చేశారు. జనసేన ఎంఎల్ఎ ప్రతిష్ట దిగజారేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన మండల కమిటీ ఆధ్వర్యంలో మండలాధ్యక్షులు అడపా నాగరాజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.నవీన్, ఆళ్ల బాలాజీ, రాఘవరాజు సురేష్, తోట సాయి, తోట రామకృష్ణ, సింగంశెట్టి పండు, దించినాడ బ్రహ్మం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేన్సర్ ఆసుపత్రి సందర్శన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కైకలూరు వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని భౌతిక, రసాయన శాస్త్ర, కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సర విద్యార్థులు 20 మంది గురువారం ఏలూరులోని గుడ్ సమారిటన్ కేన్సర్ హాస్పటల్‌ను ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాల గురించి డాక్టర్ మనోజ్ కుమార్ యాదవ్, సాంకేతిక సహాయకులు విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఎన్.శ్రీనివాస రావు, భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ పాల్ దివాకర్, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ టి.విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
డిటోర్ ఐ.పి.నెం.24/24
బిట్వీన్ :
1) లింగం కృష్ణ ... పిటీషనర్
Vs
2) ఓసూరి రాంబాబు వగైరా ... రెస్పాండెంట్స్ / 1 నుండి 19
ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పిటీషనర్ రెస్పాండెంట్స్ పై ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని **డిటోర్ ఐ.పి.నెం.24/2024** వాజ్యము దాఖలు చేసియున్నారు. యావన్మందికి ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా అభ్యంతరము గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల **ది.06-12-2024 వ సం॥రం తేది** ఉదయం 10.30 ని॥లకు శ్రీ కోర్టు వారి ముందు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై శ్రీ కోర్టు వారికి తెలియజేయవలెను. లేని యెడల పిటీషనర్ తరుపున తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
నరసాపురం, తేది: 07.11.2024
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము
తంగెళ్ల వెంకటేశ్వర రావు
అడ్వకేట్, M.A, B.L.,
నరసాపురం-534275, ప.గో.జిల్లా.
సెల్: 9848273438 & 7013351332

వేతనాలు చెల్లించాలని 104 సిబ్బంది వినతి

ప్రజాశక్తి - పోలవరం

తమ డిమాండ్లు పరిష్కరించాలని పోలవరం 104 సిబ్బంది ఎల్ఎన్‌డి.పేట ప్రాథమిక హెల్త్ సెంటర్ డాక్టర్ టి. సుష్మకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు మూడు నెలలు గా వేతనాలు చెల్లించలేదన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 104 సంఘ జిల్లా జనరల్ సెక్రటరీ రామకూరి ప్రకాష్, డ్రైవర్లు దేశబత్తుల చినబాబు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని గూటాల-2 కొత్త పట్టిసీమ రైతు సేవా కేంద్రంలో సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోట రామచంద్రపురం సాంకేతిక వ్యవసాయాధికారి బి.సోమశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : స్థానిక సొసైటీ కార్యాలయ ఆవరణలో సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖాధికారి కె.గంగాధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పి.కృష్ణమోహన్, సభ్యులు రాయి సుబ్బారావు, కుమారి, జి.నాగేశ్వరరావు, తులసీరావు, తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రైతులకు, గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సిబ్బందికి, ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల షాపు యజమానులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా కోట రామచంద్రపురం వ్యవసాయ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు బుజ్జిబాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి కె.లక్ష్మీకుమారి, గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : మండల కేంద్రమైన టి.నరసాపురం సచివాలయం-2 పరిధిలోని రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖాధికారి బి.సుమలత రైతులకు సమాచార హక్కు చట్టం-2005పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారితో పాటు రైతు సేవ కేంద్రం సిబ్బంది కె.నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : నూజివీడు మండల వ్యవసాయాధికారి వారి కార్యాలయంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఎ.చాముండేశ్వరి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ముసునూరు : వ్యవసాయ కార్యాలయం వద్ద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్.మధుమోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇఎపిఆర్‌డి బసవరాజు, అచ్యుత సత్యనారాయణ, ఉద్యానవన శాఖ అధికారి కె.జ్యోతిప్రియాంక, రైతులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : మండల పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.దుర్గారమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఇ ఒ ఏపూరి వనిల, రైతు సేవ కేంద్రం అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

ముదినేపల్లి : వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బి.వేణుమాధవ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి అవసరం

ప్రజాశక్తి - టి.నరసాపురం

విద్యార్థులు చిన్న నాటి నుంచి విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అప్పలరాజుగూడెం గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్ డిఎస్‌బి.శంకరరావు అన్నారు. స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్తలు సర్ సివి.రామన్, మేడమ్ మేరీ క్యూరీ జయంతి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పురం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముందుగా ఆ శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ శంకరరావు మాట్లాడారు. శాస్త్రవేత్తలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం పాటుపడే భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు, పాఠశాల కరెస్పాండెంట్ పురం శ్రీనివాస్ మాట్లాడుతూ విజ్ఞాన ఆకాశంలో తేజోవంతమైన తారలుగా నిలిచిన శాస్త్రవేత్తలు సివి.రామన్. మేడమ్ మేరీ క్యూరీలు అని అన్నారు. రామన్, మేరీ క్యూరీ గురించి నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయినిలు విజయలక్ష్మి, వరలక్ష్మి, సులోచన, ప్రియాంక, జ్యోతి, అనూష, రమ్యశ్రీ, మధులత, ప్రశాంతి, సుకన్య, నక్షత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపం ఏర్పాటు

ప్రజాశక్తి - మండవల్లి

స్వాతంత్రోద్యమంలో అమరులైనవారిని, ప్రజల కోసం ప్రాణాలర్పించిన వ్యక్తులను స్మరించుకుంటూ నివాళులర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రొఫెసర్ సుధామ ఫౌండేషన్ అధినేత సుధాబత్తుల విజయకుమార్ అన్నారు. స్థానిక సెంటర్‌లో ఉన్న స్వాతంత్ర సమరయోధుల శిలాఫలకాన్ని, జాతీయ రహదారి అభివృద్ధి పనిలో భాగంగా తొలగించిన వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని తిరిగి సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల స్థూపాన్ని, రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీ రామదుర్గాప్రసాద్, గుడివాడ చిట్టిబాబు, హనుమాన్, ప్రసాద్, వరప్రసాద్, సొసైటీ మాజీ అధ్యక్షుడు గుడివాడ బాబి, మురళీ, నల్ల వెంకటేశ్వరరావు, గణిశెట్టి మెహర్‌కుమార్, పసుపులేటి నాంచారయ్య, దోసనపూడి నాంచారయ్య, కొటికలపూడి వెంకటేశ్వరరావు, సాయి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు
ఐ.ఎ.నెం.65/2024 ఇన్ ఓ.ఎస్.నెం. 77/2022
బిట్వీన్:
కోసూరి వెంకట సుబ్బారావు ...పిటీషనరు
మరియు
నమ్‌గెడ్డా వేంకటేశ్వరరావు & నమ్‌గెడ్డా లీలా ...రెస్పాండెంట్స్
టు: ఆర్-5:
నమ్‌గెడ్డా మురళి, తండ్రి: లేటు నమ్‌గెడ్డా వేంకటేశ్వరరావు, R/o. డో.నెం.9-134, కుమ్మరి బజారు, సీతమ్మగారి హోటల్ లైన్, కెనాల్ ప్రక్కన, కైకలూరు గ్రామం మరియు మండలం, ఏలూరు జిల్లా.
పైన తెలిపిన పిటీషనులో రెస్పాండెంటు **ఆర్-5** యొక్క హాజరు నిమిత్తం వాయిదా ది.25-11-2024వ తేదీ అయి ఉన్నది. కావున **వాయిదా రోజు ది.25-11-2024 ఉదయం గం॥10:30 ని॥లకు కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు కావలెను.** లేనిచో వారి పరోక్షములో నోటీసు తీర్మానించబడును.
సింహాద్రి సుబ్బారావు
ఏలూరు, అడ్వకేట్, ఏలూరు.
07-11-24. ఫోన్: 94416 53989

కలప అక్రమ రవాణ అడ్డగింత

ప్రజాశక్తి - ఉంగుటూరు

చేబ్రోలులో నీడనిచ్చే భారీ వృక్షాలను ఎలాంటి అనుమతులు లేకుండా కలప మాఫియా నరికి ట్రాక్టర్లపై తరలిస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. అనంతరం అధికారులకు ఫిర్యాదు చేశారు. విఆర్ఒ ఈశ్వరి సంఘటనా స్థలానికి వెళ్లి కలప లోడును సీజ్ చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

In The Court Of The Principal Junior Civil Judge (Junior Division) Bhimavaram
O.S.No. 298/2023
Plaintiff: Pathiwada Venkata Ramana
Defendant: Meragani Appa Rao, S/o. Appa Rao, R/o. Flat No.S-3, Subhadra Residency, Srirampuram, Bhimavaram-2.
పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమన్లు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపించినను సదరు ప్రతివాది ఉద్దేశ్యపూర్వకంగా అందుకొనియుండుట లేదు. కాబట్టి సదరు ప్రతివాదికి దావా సమను అమలు నిమిత్తం **ది.19-11-2024 సం॥రం తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు సదరు ప్రతివాది స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
R.SRINIVASA MURTHY
Bhimavaram, Advocate, Bhimavaram.
05-11-24. Cell: 9948122644

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు
O.S.No. 836/2022
Between:
M/s. Union Bank of India Peravali Branch, (Erst Andhra Bank) Rep. By its Manager Tanuku. ***...Plaintiff***
AND
1) Kannepamula Shyam Babu
2) Kannepamula Ratna Kumari ***...Defendants***
TO:
1) Kannepamula Shyam Babu, S/o. Krupavaram, D.No.23-2-1, Vanapalli Vari Street, Sajjapuram, Tanuku.
2) Kannepamula Ratna Kumari, W/o. Shyam Babu, D.No.23-2-1, Vanapalli Vari Street, Sajjapuram Tanuku.
పై నెంబరు దావాలో వాది కోర్టు ద్వారా మీకు నోటీసును పంపించి ఉన్న మీరు తీసుకోకుండా ఎవైడ్ చేస్తున్నందున సబ్స్టూట్ సర్వీసు ద్వారా నోటీసు మీకు తెలియపరుచు చున్నందున మీరు పై నెంబరు దావా వాయిదా **ది.22-11-2024వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు స్వయంగా గాని లేదా మీ తరపున అడ్వకేట్ గారు ద్వారా గాని కోర్టుకు హాజరై తమ ఆక్షేపణలు తెలియపరుచుకొన వచ్చును.** లేని ఎడల సదరు గౌరవ న్యాయస్థానం వారు ఏకపక్షంగా తీర్మానము చేయుదురు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
కామన మునిస్వామి
తణుకు, అడ్వకేట్, తణుకు.
05-11-24. సెల్:9441447403

ప్రకటన
మహారాజశ్రీ ఏలూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: ఏలూరు జిల్లా
M.V.O.P.No. 205/2024
బిట్వీన్:
నల్లా నిర్మల & Other ...పిటీషనరు
అండ్
గోరింక అలివర్ & Other ...రెస్పాండెంటు
టు: ఆర్-2: మేక ఆర్.ప్రసాద్ బాబు, తండ్రి: డేవిడ్ రాజు, R/o. 4-46, మంగలగోట్టు పాలెం గ్రామం, లక్ష్మణేశ్వరం, నరసాపురం మండలం, ప॥గో॥ జిల్లా. ఓనర్ ఆఫ్ మోటార్ సైకిల్ నెం.: AP 39 BW 5874.
మీరు పై తెలిపిన ఎం.వి.ఓ.పి.నెం. 205/2024లో పై తెలిపిన 2వ ప్రతివాది అయి ఉన్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **నవంబరు నెల 27వ తేదీ 2024వ సంవత్సరం ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: 27-11-2024
నిమ్మల వీరవెంకట సత్యనారాయణ
సెల్:98482 13165
నిమ్మల నవీన్,
సెల్: 897812 27822
అడ్వకేట్స్, ఏలూరు.

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు :: ప॥గో॥జిల్లా
M.V.O.P.No. 36/2023
బిట్వీన్:
మన్నె వెంకట సత్యనారాయణ ...పిటీషనరు
అండ్
మొల్లి శ్రీను @ శ్రీరామ్ & Other ...రెస్పాండెంటు
టు: ఆర్-1 మరియు ఆర్-2:
ఆర్-1: మొల్లి శ్రీను @ శ్రీరామ్, తండ్రి: వెంకటేశ్వరరావు, R/o. శ్రీరామపురం, డి.యన్.ఆర్. కాలేజి రోడ్, భీమవరం టౌన్, ప॥గో॥ జిల్లా. డ్రైవర్ ఆఫ్ మారుతి స్విఫ్ట్ కార్ నెం.: AP 35 K 0936.
ఆర్-2: బొల్లిశెట్టి సురేష్, తండ్రి: ఆదినారాయణ, R/o. 3-191, పంచాయతీ ఆఫీస్ రోడ్, చిన్నమిరం గ్రామం, భీమవరం మండలం, ప॥గో॥ జిల్లా. ఓనర్ ఆఫ్ మారుతి స్విఫ్ట్ కార్ నెం.: AP 35 K 0936.
మీరు పై తెలిపిన ఎం.వి.ఓ.పి.నెం. 36/2023లో పై తెలిపిన 1, 2వ ప్రతివాదులు అయి ఉన్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **డిసెంబరు నెల 04వ తేదీ 2024వ సంవత్సరం ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: 04-12-2024
నిమ్మల వీరవెంకట సత్యనారాయణ
సెల్:98482 13165
నిమ్మల నవీన్, సెల్: 897812 27822
అడ్వకేట్స్, భీమవరం.

In The Court Of The Principal Junior Civil Judge (Junior Division) Bhimavaram
I.A.No.861/2023 in O.S.No.298/2023
Petitioner /Plaintiff:
Pathiwada Venkata Ramana
Respondent /Defendant:
Meragani Appa Rao, S/o. Appa Rao, R/o. Flat No.S-3, Subhadra Residency, Srirampuram, Bhimavaram-2.
పై నెంబరు దావాలో ఐ.ఎ.నెం.861/2023 నెంబరులో రెస్పాండెంటుకు నోటీసులు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపించినను సదరు రెస్పాండెంటు ఉద్దేశ్యపూర్వకంగా అందుకొనియుండుట లేదు. కాబట్టి సదరు రెస్పాండెంటుకి నోటీసులు అమలు నిమిత్తం **ది.19-11-2024 సం॥రం తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు సదరు ప్రతివాది స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
R.SRINIVASA MURTHY
Bhimavaram, Advocate, Bhimavaram.
05-11-24. Cell: 9948122644

In The Court Of The Principal Junior Civil Judge (Junior Division) Bhimavaram
O.S.No. 203/2024
వాది: Tiriveedhi Venkata Subba Rao
ప్రతివాది: Belle RAvi & Others
3వ ప్రతివాది: Jakkamsetti Bharathi, W/o. Krishna Murthy, R/o. D.No.5-48/5, B.C.Colony, NRP Agraharam, Undi, Undi Mandal.
పై నెంబరు దావాలో 3వ ప్రతివాదికి దావా సమన్లు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను పంపించినను సదరు ప్రతివాది ఉద్దేశ్యపూర్వకంగా అందుకొని యుండుట లేదు. కాబట్టి సదరు 3వ ప్రతివాదికి దావా సమను అమలు నిమిత్తం **ది.21-11-2024 సం॥రం తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు సదరు 3వ ప్రతివాది స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
R.SRINIVASA MURTHY
Bhimavaram, Advocate, Bhimavaram.
05-11-24. Cell: 9948122644

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు :: ప॥గో॥జిల్లా
M.V.O.P.No. 41/2023
బిట్వీన్:
ఏడిద భారతి పద్మ అండ్ అదర్స్ ...పిటీషనర్లు
అండ్
ముద్దుల మణికంఠ & Other ...రెస్పాండెంట్లు
టు: ఆర్-1: ముద్దుల మణికంఠ, తండ్రి: శ్రీనివాస్, R/o. 30-39/2, ఉర్రింకల వారి వీధి, చెరుకువాడ గ్రామం, పెనుగొండ మండలం, ప॥గో॥ జిల్లా. ఓనర్ కమ్ రైడర్ ఆఫ్ మోటార్ సైకిల్ నెం.: AP 39 GZ 1342.
మీరు పై తెలిపిన ఎం.వి.ఓ.పి.నెం. 41/2023లో పై తెలిపిన 1వ ప్రతివాది అయి ఉన్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **డిసెంబరు నెల 04వ తేదీ 2024వ సంవత్సరం ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ: 04-12-2024
నిమ్మల వీరవెంకట సత్యనారాయణ
సెల్:98482 13165
నిమ్మల నవీన్,
సెల్: 897812 27822
అడ్వకేట్స్, భీమవరం.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No.18/2019 in O.S.249/2015
Between:
నాళం కనకదుర్గ వెంకటేశ్వరరావు ...పిటీషనరు/డిక్రీ హోల్డర్
బంగారు శ్రీనివాస బాబు ...రెస్పాండెంటు/జడ్జిమెంటు డెబ్టర్
To.
బంగారు శ్రీనివాస బాబు, తండ్రి మాధవ మాణిక్యాలరావు, వయస్సు 50 సం॥లు, పురుషుడు, వ్యాపారం, పాలకొల్లు, పాలకొల్లు మండలం.
పై నెంబరు వారంటు అమలు గ్రంథములో జడ్జిమెంట్ డెబ్టర్ యొక్క ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని ది.**25-11-2024**వ తేదీన ఉ.గం.10.30 ని.ల లగాయితు పైన తెలిపిన కోర్టు నందు వేలం ద్వారా విక్రయించబడును. కావున కావలసినవారు వేలంలో పాల్గొని క్రియం పొందగలరు.
షెడ్యూల్
West Godavari District, Palakol Sub Registration District, Palakol Mandal, Palakol Municipal Limits an extent of 117.20 square yards of site and an RCC roof buliding therein consists ground floor and 1st floor bearing Door No.17A-5-12 in the following items.
Item No.1:
An Extent of 45.18 square yards bounded by:
East : Road
West : Item No.2
North: Wall of Golla Venkateswara Rao
South : Joint lane.
Item No.2 :
An Extent of 54.12 square yards bounded by.
East : Item No.1
West : Site of Manepalli Anasuya
North: Korukonda Datta Rao and wall of item No.3
South : Joint lane.
Item No.3:
An Extent of 17.20 square yards bounded by.
East : Wall of Korukonda Datta Rao.
West : Site of Manepalli Anasuya
North: Wall of Korukonda Datta Rao.
South : Site of Item No.1 and 2 With all easementary rights.
Amin Value : Rs.38,00,000/-
D.H.R. Value : Rs.6,28,667/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పాలకొల్లు **మేడపాటి వెంకట రామారెడ్డి**
05-11-2024 న్యాయవాది, పాలకొల్లు.